A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 157 శుక్రవారం 05 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి.? -చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 04
నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలంటే అవకాశం రావాలి.. అలా రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేశానని.ఆదాయం పెంచే మార్గాలను సూచించానని గుర్తు చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో ఆయన మాట్లాడారు."తెదేపా ప్రభుత్వ హయాంలో ఆదరణ కార్యక్రమంతో బీసీలను ఆదుకున్నాం. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు అందజేశాం. 125 కులాలకు ఆర్థికసాయం చేసిన పార్టీ తెదేపా. కార్పొరేషన్ల ద్వారా రూ.3,500 కోట్లు ఖర్చు చేశాం. రూ.75వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి.. నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి?రూ.వందల కోట్ల విలువ చేసే పరికరాలను వైకాపా ప్రభుత్వం గోదాముల్లో ఉంచేసింది. వాటిని తుప్పు పట్టేలా మార్చారు తప్ప పేదలకు ఇవ్వలేదు.

వైకాపా ప్రభుత్వం రాగానే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారు. బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారు కానీ.. మూడు రాజధానులట! రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని.. దాన్ని పూర్తి చేస్తాం. బీసీలకు ఏం చేశారని వైకాపా నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారు?" అని చంద్రబాబు నిలదీశారు..



# ఏపీ లో ఫిబ్రవరి 2న ఎలక్షన్ కోడ్.?

## -మార్చి 6న ఎన్నికలు. -3 కోట్ల 69 లక్షల మంది ఓటర్లు.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 04:
ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. 2024 ఫిబ్రవరి 2న ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి 6న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపద్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఏపీలో విమర్శలు ప్రతి విమర్శలు మధ్య ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టు తయారుచేసింది. తన కార్యక్రమాలు ముమ్మరం చేసింది.ఓ వైపు ఈవీఎం ల మీద అవగాహన కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది.ఇక తాజాగా ఏపీలో వున్న ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది.

ఇక ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది.ఇక ఇందులో పురుషుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది.ఇక రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపురం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది.






# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక

## - షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్,జనవరి4(
తెలంగాణలోని ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

# రాజన్న రాజ్యాన్ని స్థాపించడమే నా ప్రధాన ధ్యేయం.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 04:
రాజకీయం ఎప్పుడూ ఒకేలా ఉండదు. పరిస్థితులకు తగ్గట్లు మారుతుంటుంది. నేతలు కూడా అంతే. ఇప్పుడు వైఎస్ షర్మిల రాజకీయ ప్రస్థానం కూడా కీలక దశకు చేరుకుంది.ఓవైపు పార్టీ విలీనం, ఇంకోవైపు జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించే దిశగా షర్మిల కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాజకీయాల్లో ఇదొక సాధారణ పరిణామమైతే కాదు.ఇదీ వైఎస్ షర్మిల మాట. కాంగ్రెస్ లో చేరుతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నా%ెూ% ఇన్నాళ్లకు ఖర్గే, రాహుల్ సమక్షంలో సాధ్యమైంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికారికంగా కాంగ్రెస్ లో విలీనమైంది. వైయస్సార్ టిపి పార్టీ పెట్టి కేసీఆర్ పై ఎడతెగని పోరాటం చేసిన షర్మిల.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో జాతీయ స్థాయిలో మరింత కీ రోల్ పోషించేందుకు సిద్ధమయ్యారు. తన అనుచరులు, వైఎస్ఆర్ టీపీ ముఖ్య నేతలతో కలిసి వెళ్లి ఢిల్లీ ఏఐసీసీ ఆఫీస్ లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత సోనియాగాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.

కాంగ్రెస్ లో చేరుతూనే బీజేపీని టార్గెట్ చేశారు షర్మిల. దేశంలో అతిపెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్సేనని, అన్ని వర్గాలను కలుపుకుంటూ, అన్ని వర్గాలను కలుపుతూ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పనిచేస్తానన్నారు. వైఎస్సార్ అడుగు జాడల్లో నడుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నది తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కల అని, దాన్ని నెరవేర్చే యత్నంలో తాను భాగస్వామిని అవుతున్నందుకు షర్మిల సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రతీ ఒక్కరి ఆకాంక్షలు నెరవేరుస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఓ క్రిస్టియన్ గా మణిపూర్ లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందని వైఎస్ షర్మిల చెప్పడం.. కేంద్రంలో సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగుతుందోనన్న విషయాలు ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్ లో, అలాగే జాతీయ స్థాయి



రాజకీయాల్లో తన రోల్ ఎలా ఉండబోతోందన్న విషయాలపై క్లారిటీ ఇచ్చినట్లయింది.

కాంగ్రెస్ తో మరో ఇన్నింగ్స్ మొదలు పెట్టిన షర్మిల ఇప్పుడు ఆ పార్టీలో ఏ రోల్ అప్పగిస్తారన్నది కీలకంగా మారుతోంది. ఏఐసీసీలో కీలక పదవి ఉంటుందని చెబుతున్నారు. ఇంకోవైపు ఏపీలో పార్టీని గాడిన పెట్టే బాధ్యతలు తీసుకుంటారా. ఏపీలో అసెంబ్లీకి పోటీ చేస్తారా.. లేదంటే లోక్ సభకు పోటీలో ఉంటారా అన్నది కీలకంగా మారింది. అది కూడా త్వరలోనే క్లారిటీ వస్తుందని చెప్పుకొచ్చారు. మరోవైపు కుటుంబాలను చీల్చి రాజకీయం చేయడం కొందరి నైజం అంటూ ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై షర్మిల రియాక్ట్ అయ్యారు. జగన్ ఏమన్నారో తనకు తెలియదని, ఏపీ కాంగ్రెస్ లో తన రోల్ ఏంటన్నది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని చెప్పుకొచ్చారు.

ఏపీలో అన్న జగన్ తో పొసగకపోవడంతో షర్మిల రాజకీయ భవిష్యత్ రకరకాల మలుపులు తిరిగి చివరి కాంగ్రెస్ దగ్గరికి చేరుకుంది. నిజానికి జగన్ జైలులో ఉన్నప్పుడు ఏపీలో వైసీపీ




ఉనికిని కాపాడడంలో షర్మిల కీ రోల్ పోషించారు. ఏపీలో పాదయాత్ర చేశారు. పార్టీని నమ్ముకున్న వైసీపీ కార్యకర్తలు, నేతలు చెల్లా చెదురు కాకుండా చూసుకున్నారు. జగన్ సీన్ లోకి వచ్చాక కుటుంబ రాజకీయ కథా చిత్రం మెల్లమెల్లగా మారుతూ వచ్చింది. ఇక 2019లో ఏపీ సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టాక.. షర్మిల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

మరోవైపు ఆస్తి పంపకాల విషయంలోనూ విబేధాలు వచ్చాయన్న టాక్ ఉంది. ఏపీలో ఇక అన్న జగన్ తో కుదరదని తెలిసి తెలంగాణకు షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ వైఎస్ఆర్ టీపీ పేరుతో పార్టీ పెట్టారు. పాదయాత్ర చేశారు. అయితే పరిస్థితులు అనుకూలించలేదు. చివరకు ఎన్నికల్లో అభ్యర్థులను పోటీ పెట్టకుండా కాంగ్రెస్ కు మద్దతు పలికారు. ఇప్పుడు ఏకంగా తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి హస్తం పార్టీలో జాయిన్ అయ్యారు. ఇప్పుడే అసలు కథ మొదలైంది



# షర్మిలను రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తాం: -మంత్రి పెద్దిరెడ్డి

వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో అవకాశం లేక షర్మిల తెలంగాణలో సొంత పార్టీ పెట్టుకున్నారని... ఇప్పుడు ఆ పార్టీని కాంగ్రెస్ లో కలిపేశారని చెప్పారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడానికి, ఏపీ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. జగన్ ను జైలుకు పంపించిన కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరినా... వారిని తాము రాజకీయ ప్రత్యర్థులుగానే చూస్తామని అన్నారు. తమ నాయకుడు జగన్ కోసం తాము ఎప్పటికీ పని చేస్తూనే ఉంటామని చెప్పారు. జగన్ ను మరోసారి సీఎంగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేయడం చంద్రబాబు, సోనియాగాంధీల నైజం అని విమర్శించారు. ఎన్ని జాకీలు పెట్టి లేపినా నారా లోకేశ్ లేవడని అన్నారు.

# ఉచిత విద్యుత్ పథకం కొనసాగిస్తాం ..

## మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ – రజక, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సెలూన్, లాండ్రీ, ధోబీఘాట్‌లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరని చెప్పారు.ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్‌లు, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక శాఖ బడ్జెట్‌ను విడుదల చేయాలని ఈ మేరకు మంత్రి కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామినిచ్చారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# రాష్ట్ర విభజన చట్టం హక్కులకు భంగం కలిగించేలా ఉన్న చీకటి జీవోను రద్దు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 04:
బొజ్జా దశరథ రామిరెడ్డిని జుడిషియల్ కస్టడీ నుండి విడుదల చేసిన సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏర్వ రామచంద్రారెడ్డి అధ్యక్షతన గురువారం జనవరి 4 తేదీ నంద్యాల సమితి కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ హక్కుల సాధన దిశగా చేస్తున్న కార్యక్రమాలలో తన్ను అరెస్టు చేసిన సందర్భంగా రాయలసీమ వివిధ ప్రాంతాలలో ఆందోళనలు, నిరసనలు చేపట్టి సంఘీభావం తెలియజేసిన రాయలసీమ ప్రజా సంఘాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా నంద్యాల శాసనసభ్యులు రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్, మూలింటి మారెప్ప, మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మోహన్ రావు, వైఎస్ఆర్సిపి నాయకులు రాజగోపాల్ రెడ్డి, సిపిఎం రైతు సంఘం నాయకులు రాజశేఖర్, సిపిఐ పార్టీ రైతు సంఘం నాయకులు బాబా ఫక్రుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, అడ్వకేట్ శంకరయ్య, వివాద రైతు సంఘాల నాయకులు, మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

రాయలసీమ సాగునీటి మరియు ఇతర మౌళిక వసతుల కోసం రాజకీయాలకు అతీతంగా రైతు సంఘాల పోరాటాన్ని గుర్తించి, కొనియాడిన శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇప్పటికైనా తాత్కాలిక కలెక్టరేట్ ను తక్షణమే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి తరలించి, భారతదేశంలో గుర్తింపు పొందిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిరక్షించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు రాజ్యాంగబద్ధంగా బచావత్ ట్రిబ్యునల్ మరియు రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కులను భంగం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6, 2023న తెచ్చిన చీకటి చట్టాన్ని వ్యతిరేకించే దిశగా ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకుపోతానని, తనకు సంఘీభావం తెలియజేసే సందర్భంగలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి హామీ ఇచ్చినందకు,శిల్పాకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాయలసీమ కీలకమైన అంశాలను తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పెట్టేలాగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చిన మాండ్ర శివానందరెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాయలసీమకు కీలకమైన సమస్యల పరిష్కారానికి మరియు రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు సంబంధించిన విషయాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకొని పోతామని హామి ఇచ్చిన నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ ఇన్చార్జి మోహన్ రావు కు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ పత్రిక సమావేశంలో బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులకు మరీ ముఖ్యంగా రాయలసీమ సాగునీటి హక్కులకు విఘాతం కలిగిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6న తీసుకుని వచ్చిన చీకటి చట్టం రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుండి పోరాడాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ చట్టం రద్దుకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్, తుంగభద్ర వరద కాలువ,వేదవతి ఎత్తిపోతల పథకం,తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ నిర్మాణాలను చేపట్టే లాగా అన్ని రాజకీయ పార్టీలు ఈ



అంశాలను తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని, ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా అన్ని రాజకీయ పార్టీలు తమ కార్యాచరణ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న బుందేల?ండ్ తరహా ప్యాకేజీ నిధులు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వము కృషి చేయాలని మరియు అన్ని రాజకీయ పార్టీలు కార్యచరణ ప్రకటించాలని కోరారు. రాయలసీమలో చెరువులు అభివృద్ధి పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని ఆ దిశగా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, గడివేముల మండల రైతు నాయకులు ఈశ్వర్ రెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, కుందూ పరిరక్షణ సమితి నాయకులు రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, తిరుపాల్ యాదవ్, మహిపాల్ రెడ్డి, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ దారులను మోసం చేసిన జగన్ రెడ్డి.

## -జనసేన నాయకులు రాచమడుగు సుందర్ చందు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 04:
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తానన్న 3000 పించను దిగిపోయే ముందు ఇచ్చి పింఛనుదారులను మోసం జగన్ రెడ్డి మోసం చేశార జనసేన నాయకులు రాచమడుగు సుందర్ చందు విమర్శించారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ... వృద్ధులకు, వితంతువులకు, మరియు వికలాంగులకు 4 తారీకు అవుతున్న కానీ వారందరికీ పింఛన్ అందలేదన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టుగానే జగన్ రెడ్డి పింఛనుదారులను కూడా మోసం చేశాడని అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి, సంవత్సరానికి 250 రూపాయలు మాత్రమే పెంచుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నందువల్ల పెన్షన్ 3000 రూపాయలకు పెంచి ఇచ్చి వృద్ధులను వితంతువులను వికలాంగులను మోసం చేశాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పెన్షన్ 3000 ఇస్తానంటే ప్రజలు నమ్మి ఓట్లేసారని తీరా నాలుగున్నర ఏళ్ల తరువాత



కేవలం మూడు నెలల ముందుగా పెన్షన్లను 3000 చేసి మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. జగన్ ఇస్తానన్న 3 వేల రూపాయల పెన్షన్ దఫా దఫాలుగా పెంచుతూ వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగున్నరేళ్ల కాలం పట్టిందని ఎద్దేవాచేశారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు పెన్షన్ లబ్ధిదారులు ఒక్కరికి 18 వేల రూపాయలు జగన్మోహన్ రెడ్డి బకాయి పడ్డాడని, దీనిని రాష్ట్ర ప్రజలుగమనించాలన్నారు.కేవలం పెన్షన్ పెంచుతున్నాము అన్న మాట చెప్పడానికి కాకినాడ స్మార్ట్ సిటీ నిధులతో రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని జనసేన నాయకులు రాచమడుగు సుందర్, చందు , ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి నిర్మించిన కిడ్కో ఇళ్లకు పేర్లు మార్చి రంగులు వేసుకుని ప్రారంభించడం తప్ప వైసిపి ప్రభుత్వం నిర్మించినవి ఏమి లేవన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాల్లో 120 పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని ఎటువంటి అభివృద్ధి ప్రకటన చేయకుండా సాగిన ముఖ్యమంత్రి పర్యటన ఫలితం శూన్యమని, చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి జగన్ రెడ్డి తాడేపల్లి నుండి కాకినాడకు వచ్చినట్టుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు సుందర్ ,చందు, సాయి ప్రదీప్ రెడ్డి ,గురు, చిన్న, సంజీవ రాయుడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

## - సిఐటియు - సమ్మె వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

## -10వ రోజు మున్సిపల్ కార్మికులు ఆకులు తింటూ వినూత్న రీతిలో నిరసన

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 04:
సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల దీక్షా శిబిరంలో 9వ రోజు బుధవారం మున్సిపల్ కార్మికులు ఆకులు తింటూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి పట్ల వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, కోశాధికారి నాగమద్దయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను చివరి సంవత్సరం లోనైనా ప్రభుత్వం అమలు చేస్తుందని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తుందని లేదా సమాన పనికి సమాన వేతనం అయినా ప్రకటిస్తుందని కార్మికులు ఎదురుచూశారని అయితే కార్మికుల ఆశలను ఈ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 2024 ఎన్నికలకు ముందు అయినా అమలు చేయకుండా ప్రభుత్వం కార్మికులకు శఠగోపం పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కొరకు గత నాలుగున్నర సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.కావున ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ గత్యంతరం లేని పరిస్థితులలో నిరవదిక సమ్మెకు పిలుపునిచ్చింది అన్నారు.కరోనా సమయంలో కూడా మున్సిపల్ కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రజల కోసం పనిచేశారన్నారు.అయినా వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తున్నందున నిరవధిక సమ్మె తప్పడం లేదన్నారు

సమ్మె వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.ప్రజలు కూడా మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల




పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెను సహృదయంతో అర్థం చేసుకొని మున్సిపల్ కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుళ్లాయప్ప,పెద్ద ఎల్లయ్య,గోవిందు, దేవదానం,ఏసు,ఆవులయ్య, పైామారావు, రామాంజి, వెంకటలక్ష్మమ్మ, రంగనాయకులమ్మ,అంజనమ్మ లలితమ్మ,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి చేతుల మీదుగా కొత్త పెన్షన్ల పంపిణీ.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం జనవరి 04:
కోవెలకుంట్ల మండలంలోని హరినగరం గ్రామపంచాయతీలో మంజూరైన రెండు కొత్త పెన్షన్లను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు వైసీపీ నాయకుడు సవరం నాగ ముని తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెన్షన్ల పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, వైసీపీ నాయకుడు తిమ్మయ్య, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో జరుపుకున్న ప్రపంచ అంధుల దినోత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 04:
నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాలకాడ.మీ పాఠశాలలో జనవరి 4వ తేదీన అనగా గురువారం ప్రపంచ అంధుల దినోత్సవం జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచంలో కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఈ రోజున జరుపుతారు. ప్రపంచంలో సుమారు 4వేలకు పైగా లిఖిత భాషలు ఉన్నాయి వాటిలో అంధుల కోసం ఉన్న రాతలు చాలా తక్కువ ఆ కొన్నింటిలో ఎక్కువ మంది అంధులు ఉపయోగిస్తున్న లిపి బ్రెయిలీ లిపి.చూపు ఉన్నవారు ఏ భాష అయినా తేలికగా నేర్చుకోగలరు మరి చూపు లేని వారి పరిస్థితి ఏమిటి? అలాంటి వారికి చుక్కానిలా మారింది ఈ బ్రెయిలీ లిపి అని విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం గారు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

## -ఎంపిడిఓ శివ నాగజ్యోతి



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 03:
జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శివ నాగజ్యోతి తెలిపారు.గురువారం ఆమె మాట్లాడుతూ మహానంది మండలంలోని గోపవరం, బొల్లవరం, మసీదుపురం, తమ్మడపల్లె, గాజులపల్లె2, సీతారామపురం, బుక్కాపురం, మహానంది, అబ్బిపురం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ విడత కార్యక్రమం ఈ నెల 5నుండి మార్చి 5 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివ నాగజ్యోతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామాల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# రైతాంగాన్ని పట్టించుకోని మోడీ

## - కాంగ్రెస్ మాత్రమే దేశానికి రక్ష

నిజామాబాద్,జనవరి4
రైతుల పంట ఉత్పత్తులపై ఎంఎస్పీ ధరపై 20శాతం బోనస్ అధికంగా చెల్లించాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు రైతులకు పండగ అంటూ వరాలు ప్రకటించిన మోడీ ఇప్పుడు రైతాంగం గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఏటా మద్దతు ధరల కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగిన పట్టింపు లేదన్నరు. ప్రజలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. నోట్ల రద్దు తర్వాత 50 రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని చెప్పారని ఎంత మంది నల్లకుబేరులను బయటకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మళ్లీ దేశానికి కాంగ్రెస్ పరిపాలన అవసరమని గుర్తించారని చెప్పారు. సామాన్యులు, పేదలు పడుతున్న ఇబ్బందులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగడుతామని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో రోజు కూలీ, కార్మికులు, పేదలు, సామాన్యులపై ప్రభావం పడిందన్నారు. పదేళ్లు కావస్తున్నా కష్టాలు గట్టెక్కలేదన్నారు. ఏవర్గంకూడా ఆనందంగా లేదని, రాహుల్ నాయకత్వంలో రాష్ట్రంలో లాగేనే దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని షబ్బీర్ అలీ అన్నారు.

# హెచ్చరికలకు భయపడం

ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

- సిఐటియు

-24వ రోజుకు చేరిన

అంగన్వాడీల సమ్మె.




ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 04:

అంగన్వాడీలు సమ్మె చేస్తున్నది వేతనాలు పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యుటీ చెల్లించాలన్న ప్రధాన డిమాండ్లతో అవి తేల్చకుండా సమ్మె ఆగదు.%జుఖ% ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 24వ రోజు గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కొనసాగింది. తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. అనంతరం

సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు.పి.రామాంజనేయులు,ఏవి.భాస్క ర్ రెడ్డి,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళు

సులోచన,రహమద్బి,సుమత

మాట్లాడుతూ.. అంగన్వాడీలు

24 రోజులుగా రోడ్డున పడి సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా అంగన్వాడీలపై అబద్ధాలను ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం చేయని ప్రయత్నం అంటూ లేదని అంగన్వాడీ సెంటర్ ల తాళాలు బద్దలు కొట్టించి సచివాలయ ఉద్యోగులతో పనులు చేయిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారు మున్సిపల్ కార్మికులు కూడా సమ్మె చేస్తున్నారు కదా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సచివాలయ ఉద్యోగులతో కాలువలు క్లీన్ చేయించి,రోడ్లు ఊడిపించి, చెత్త ఎత్తిస్తారా అని ఎద్దేవా చేశారు.మరోవైపు అంగన్వాడీల సమస్యలు అన్నీ పరిష్కరించాము విధులలో చేరాలని అంటున్నారని ఇది ప్రజలలో అంగన్వాడీలపై వ్యతిరేక భావనను ప్రచారం చేయడంలో భాగమని అన్నారు.ప్రధాన డిమాండ్లపై తేల్చకుండా చివరి ఒకటి,రెండు డిమాండ్లను పరిష్కరించినంత మాత్రాన సమ్మె ఎలా ఆగుతుందని ప్రశ్నించారు.

మరోవైపు పలానా సమయంలో గా ఉద్యోగాలలో చేరకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారని మీ హెచ్చరికలకు,తాటాకు చెప్పులకు భయపడబోమని, రాబోవు ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని ప్రధాన డిమాండ్లపై తేల్చకుండా సమ్మెను ఆపే ప్రసక్తే లేదని ఇంకా ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి

యూనియన్ నాయకురాళ్లు యశోద,లక్ష్మీస్వరి,సుభద్ర,ఆదిలక్ష్మి,రాజేశ్వరి,శ్యామల,( పమీల,ధనలక్ష్మి,మాధవి,

అరుణ,లక్ష్మీదేవి,మాసుంబి

నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం...

# ప్రజల పాలిట శాపం.

-జగనన్న కాలనీలో సౌకర్యాలు లేక కాలనీవాసులు అవస్థలు.

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జనవరి 04:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడానికి జగనన్న కాలనీలను ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ లక్ష్యం చాలా గొప్పది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో జగనన్న కాలనీలో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు బండి ఆత్మకూరు మండలంలోని సర్వాంగ సుందరంగా తయారైన పెద్దదేవలాపురం జగనన్న కాలనీలో దాదాపు 160 మంది ఇల్లు నిర్మించుకున్నారు. ఇందులో చాలామంది నివాసం కూడా ఉంటున్నారు. అయితే ఇక్కడ వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఇంటి నుండి బయటకు రావాలంటే వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు భయపడుతున్నారు. రాత్రి వేళల్లో పాములు విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష టు కార్యక్రమానికి వస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి తమ సమస్యలు విన్నవించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇక అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.

# 2వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె.

- సంజీవనగర్ గెట్ వరకు

ర్యాలీ, ధర్నా

- మద్దతు తెలిపిన కాంగ్రెస్

పార్టీ నాయకులు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 04:

ఏపి మున్సిపల్ కార్మికుల సమ్మె

2వ రోజుకు చేరింది. గురువారం నంద్యాల పట్టణ మునిసిపల్ కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో మునిసిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మకులు మునిసిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి మునిసిపల్ కార్యాలయం వరకు పెద్ద సంఖ్యలో నినాదాలు చేసుకుంటూ వచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావ్, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, ట్రెజరర్ ప్రసాద్ లు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులను, పార్క్ వర్కర్లను, స్కూల్ స్వీపర్లను, టాయిలెట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు ధరలకనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలివ్వాలని,

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లలు విధుల్లో మరణిస్తే 30 లక్షల రూపాయలు, ప్రమాదాల బారిన పడితే 10 లక్షల రూపాయలు చెల్లించాలని, టైం స్కేల్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆయా కార్పోరేషన్, మున్సిపాలిటీ, నగరపంచాయితీ జనాబాకు తగ్గట్టుగా మున్సిపల్ కార్మికులు పిహెచ్, నాన్ పిహెచ్ వర్కర్లను నియమించాలని, కోవిడ్ 19 విపత్తులో పారిశుద్ధ్య పనులకు తీసుకున్న కార్మికులను యధావిధిగా కొనసాగించి, సాంఘిక భద్రత కల్పించాలని, డ్రైవర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్కూలు స్వీపర్లకు, టాయిలెట్ వర్కర్లకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, కరోనా విపత్తులో మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యాభై లక్షల రూపాయలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలిచ్చి, సాంఘిక భద్రత కల్పించి అఫ్కాస్ లో చేర్చాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, భూమిని శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివరాముడు, నాయకులు మస్తానయ్య, మద్దయ్య, లక్ష్మమ్మ మద్దిలేటి చిన్నమ్మ లలితమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రికల ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటును జగన్ తట్టుకోలేడు.

-నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 04:

ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక జగన్ ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థులను మారుస్తున్నాడని ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటును జగన్ తట్టుకోలేడని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తున్నారని.వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉంటుందో వారికే అర్థంకాక ఆవేదనతో ఉన్నారని జగన్ ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు మార్చడని జగన్ రెడ్డి నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మరే ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారని తెలిపారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్ల వెనక్కి నెట్టబడిందనిదీంతో ప్రజల మళ్ళీ చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలి కంకణం కట్టుకున్నారని, ప్రజల నుండి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధపడుతున్నారని.జగన్ కు ఓటమి భయం పట్టుకుందని రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని.వాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కామిని మల్లికార్జున టీడీపీ నాయకులు చంద్ర రెడ్డి రాంగోపాల్ రెడ్డి పి.డి హుస్సేన్ పిట్టల మాదార్ సా తదితరులు పాల్గొన్నారు.

# యానిమేటర్లు అన్యాయంకి బలి అవుతున్నారు .



సత్తెనపల్లి

నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ యానిమేటర్లు ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాన్ని వివరించి వాళ్ళని తెలుగుదేశం అనే ముద్ర వేసి తొలగించారని వారిపై అక్రమ కేసులు బనయించారని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి భీమినేని వందనా దేవి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య పాల్గొన్నారు ఈ విషయం మీద కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎప్పుడు దళితులను మోసం చేస్తూనే వచ్చింది పలు కార్పొరేషన్ కు చెందిన డబ్బులను కూడా దోచుకుందని ధ్వజమెత్తారు తెలుగుదేశం జనసేనకూటమి ప్రభుత్వం రాగానే వాళ్ల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు వారితోపాటు అధిక సంఖ్యలో యానిమెట్లు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జనవరి 04:




ఓర్వకల్ మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో శివ ప్రసాద్ రెడ్డి ఎంఈఓ కార్యాలయంలో ఓంకార్ యాదవ్ యుటిఎఫ్ క్యాలెండర్ యుటిఎఫ్ మండల కార్యదర్శి పోలు నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీధర్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్వో కి ఎంఈఓ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయ డిఏ బకాయిలు చెల్లించాలని అలాగే ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం పూనుకోవాలని ఎందుకంటే జీతాలు ఆలస్యంగా పడటం వలన ఉద్యోగ ఉపాధ్యాయులకు తమ తమ వ్యక్తిగత బ్యాంకు లోన్లో ఈఎంఐ పెనాల్టీలు పడుట వలన అదనంగా ఆర్థిక భారం పడుతుంది. అంతేకాకుండా ఆర్జిత సెలవుల బకాయిలు మెడికల్ బిల్స్ బకాయిలు పిఎఫ్ బకాయిలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనియెడల మిగతా కార్మిక సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కే దుర్గాప్రసాద్ జిల్లా కమిటీ సభ్యులు రాజు భాస్కర్ భవన నిర్మాణ మండల నాయకులు సుధాకర్ సిఐటియు మండల నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## జనం కోసం పనిచేసే వారికే జనబలం !

గురువారం 4-1-2024

జనగళం మేమే..జనబలం మేమే. గులాబీదళం..పార్లమెంటులో ఉండాల్సిందే.. ఓటమి తరవాత ఇప్పుడు గులాబీ దళానికి ప్రజలు గుర్తుకు వస్తున్నారు. ప్రజలకు మేమే అండ అని చాటుకోవాలని తపన పడుతు న్నారు. అయినా అహంకారం వీడినట్లుగా కానరావడం లేదు. తమ తప్పుల వల్లనే ఓటమి చెందా మని యువరాజావారు భావించడం లేదు. చేసిన తప్పులపై సమీక్ష చేసుకుని ఉంటే బాగుండేది. కానీ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంపై అప్పుడే నిందలు వేసే పనిలోపడ్డారు. నిలదీసే చర్యలకు పూనుకుంటున్నారు. మేడిగడ్డ అక్రమాలపై చీమకుట్టినట్లు లేదు. విద్యుత్ అప్పులపైనా నిజాలు చెప్పడం లేదు. అప్పుల చిట్టా విప్పితే ఆస్తులు సంపాదించి పెట్టామని గొప్పలు చెబుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేక నానా తిప్పలు పెట్టారు. 20 ఏళ్లనాటి జర్నలిస్టుల భూ సమస్యను పరిష్కరించలేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా ఖాతరు చేయలేదు. రైతుబంధు లాంటి పథకాలతో వేలకోట్లు దుర్వినియోగం చేశారు. దళితబంధులోనూ అదే జరిగింది. వీటిపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకుంటారా లేదా అన్నది చూడాలి. ఇకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయించాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతల తీరు కెసిఆర్‌ను రక్షించే ఎత్తుగడ తప్ప మరోటి కాదు. సిబిఐకి అప్పగిస్తే.. ఏం జరుగుతుందో తెలియంది కాదు. అందువల్ల పదేళ్ల పాపాలపై రాష్ట్రంలోనే విచారణ జరగాలి. ఇన్ని పాపాలు చేసి..ఓడిపోయాక కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా అహంకారం ప్రదర్శించే నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. అలాగే ఇలాంటి వారు మన నాయకులని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. సమీక్షల పేరుతో ఇప్పుడు పార్లమెంటులో అడుగు పెట్టడం ఎలా అని ఆలోచన చేస్తున్నారు. ఆధునిక రాజకీయాల్లో రాటుదేలడమన్నది అంత సులువు కాదు..ప్రజల ఆదరణ పొందడం అన్నదీ మరీ అంత సులవూ కాదు...ప్రజల నాడి తెలుసుకోవాలి. ప్రజల్లో ఆదరణ పొందాలి. ఓట్ల కోసం కాదు..జనం కోసం ఆరాటపడే తపన అన్నది ఎంతమందిలో ఉంటుంది. ప్రజలంతా పార్టీలకు అతీతంగా తమ నాయకు డు ఫలానా అని చెప్పగలిగిన వారు ఎంతమంది ఉంటారు..? అలా ప్రజల గుండెల్లో గూడుకట్టు కుంటే అంతకుమించిన అదృష్టం ఉంటుందా..? అలా ఎంతమంది చేస్తారు..ఎంతమంది జనం నాడి పడతారు... ఎంతమంది జనం గుండెచప్పుడు అవుతారు...అలా జనం గెండెచప్పుడుగా మారుతారు. ఇవీన్ని ఉన్నాయని నమ్మి తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా కెసిఆర్‌ను తమ నాయకుడిగా గుర్తించి తలపైకి ఎత్తుకున్నారు. తెలంగాణ యావత్ సమాజం కూడా కెసిఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా రెండుసార్లు అధికారం కట్టబెట్టారు. కానీ జరిగిందేమిటి..?ప్రజలతో నాకు పనిలేదన్నారు. సిఎంను కలవాల్సిన అవసరం ప్రజలకు ఏమిటని ప్రశ్నించారు. నేనే తెలంగాణ తెచ్చానని తలపొగరు ప్రదర్శించారు. నిస్వార్థ రాజకీయాలను ఔపోసన పట్టే వారు ఎంతమంది...? ప్రజలతో ఓట్లు వేయించుకుని..వారిని దూరం పెట్టి..ఎన్నికల ముందు వంగివంగి సలామ్ కొట్టే ఈ రోజుల్లో అరుదైన నేతలూ ఉన్నారు. అలాంటి వారిలో ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ముందుంటారు. జనం గుండె చప్పుడుగా మారుతున్నారు. వారి కాలుకు ముల్లు గుచ్చుకుంటే తీయలేకపోవచ్చు..కానీ వారికి నేనున్నాననే ధైర్యం..భరోసా ఇవ్వగలిగే నాయకుల్లో తప్పుకుండా ఉండేవారు అరుదుగా కనిపిస్తారు. అలాంటి వారిలో చప్పున చెప్పుకునే నేత నవీన్ పట్నాయక్. అంతెందుకు మనదగ్గర ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కూడా అలాంటి వారి కోవలోకే వస్తారు. కానీ ధరణిలో ఆయన భూమి కూడా ఆగమయ్యిందని తెలిసాక...కెసిఆర్ హయాంలో జరిగిన అకృత్యాలు తలచుకుంటేనే బాధేస్తోంది. ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదు. తన ఫామ్ హౌజ్‌కు నీళ్ల కోసం కాళేశ్వరం డిజైన్ చేసుకున్న ఘనుడు కెసిఆర్. ప్రజదర్బార్‌లో వస్తున్న ఫిర్యాదులు చూస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకమేమిటో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వారిని నమ్మితే మళ్లీ గడీల పాలన తప్పదు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు సిఎం అయ్యాక చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజలకు చేరువయ్యే పనుల గురించి ఆలోచన చేస్తున్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. నిజానికి నేటి రాజకీయం కత్తి మీద సాములాంటిది. కాంగ్రెస్ లాంటి పార్టీలో ఓ వైపు అధినేతను మెప్పించాలి. పార్టీ ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చాలి. ప్రజల అభీష్టం కూడా నెరవేర్చాలి. ఈ రెండూ అంత సులవైన విషయాలు కావు. అందుకే పార్టీలకు అతీతంగా ప్రజలు ఆయనంటే ప్రత్యేక అభిమానం చాటుతున్నారు. నెలరోజుల్లోనే విలక్షణ శైలితో రేవంత్ ముందుకు సాగుతున్న తీరు ప్రజల్లో భరోసా కల్పిస్తోంది. పేదలకు మేలు జరిగేలా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నారు. అనేక పథకాలను పట్టాల కెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. ఓట్లు వేయించుకుని...తాను ఎమ్మెల్యేగా గెలిచానని, సిఎంను అయ్యానని మిన్నకుంటే ప్రజలు ఎలా ఆదరిస్తారు.. అందుకే..నిరంతరం కృషి చేయాలి. ప్రజలంతా తమ బాధలను ఆత్మీయులకు చెప్పు కున్నంతగా చనువు ఇవ్వాలి. న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలిగించాలి. సమస్యలను పరిష్కరిస్తూ.. భరోసా కలిగించాలి. గత ప్రభుత్వం హయాంలో ఇలాంటి అనుభవాలు లేవు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్న దానికన్నా ..రేవంత్ సిఎంగా మంచి చేస్తాడన్న నమ్మకం కలుగుతోంది. అదే రేపటి ఎన్నికల్లో నిలబెడుతుంది. -

# ఎన్నికల సంవత్సరంలో సంక్రాంతి

## కోడిపందాలను అడ్డుకోవడం సాధ్యమేనా - మరో పది రోజుల సమయంతో ముందస్తు ఏర్పాట్లు

ఏలూరు,జనవరి4 :

సంక్రాంతి పండుగకు సమయం దగ్గర పడుతోంది. మరో పదిరోజులే ఉంది. ఈలోగా ఎన్నికల వేడి కూడా రాజుకుంటోంది. అయితే ఆంధ్రాలో సంక్రాంతి అంటే సందడే వేరు. కోడిపందాల జోరు ఏటా తగ్గడం లేదు. సరదాల పేరిట నిర్వహించే కోడి పందేలు, ఇతర జూదాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. పందెం కోళ్లను పెంచే ఫారాలు, వాటికి కత్తులు కట్టే వారిపైనా పోలీసులు నిఘా పెడుతున్నా..ఏటా జోఉ పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. గతంలో మండల స్థాయి కమిటీలు కోడి పందేలు ఎక్కువగా జరిగే గ్రామాల్లో అవగాహన కల్పించడానికి సమావేశాలు ఏర్పాటు చేసినా ఫలించలేదు. పందేలకు అనుకూలంగా ఉన్న అధికారపార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధుల ద్వారా నిర్వాహకులు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. కేవలం మూడు రోజులు అనుమతులిస్తే కత్తి కట్టకుండా డింకీ పందేలు నిర్వహిస్తామని వారు చెబుతున్నట్లు తెలుస్తోంది.ముందస్తు చర్యగా పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, ఎన్‌జిఒ ప్రతినిధులు, ఇతర అధికారులు ఏటా ప్రయత్నిస్తూనే ఉన్నారు. చట్టాలను అనుసరించి ఏర్పాటైన మండల స్థాయి కమిటీలే కోడి పందేలు జరగక్కుండా చూడాల్సి ఉంది.

నిబంధనలు ఉల్లంఘించి కోడి పందేలు నిర్వహించే వారు, వాటిని ప్రోత్సహించే వారిపైనా చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. కోడి పందేలకు ప్రసిద్ధి చెందిన ఉభయ గోదావరి జిల్లాలు సహా అన్ని జిల్లాలపైనా దృష్టి కేంద్రీకరించమని ఏటా పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తుంటారు. గతంలో పందేలు నిర్వహించిన వారిని పండుగకు ముందు రోజుల్లోనే బైండోవర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫ్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి పందేలను నిర్వహిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయినా బరులు తప్పవని ప్రజలు కూడా అంటున్నారు. ఈ యేడు ఎన్నికల సంవత్సరం కావడంతో చూసీచూడనట్లుగా ఉండడం ఖాయమన్న అభిప్రాయంలో ప్రజలు ఉన్నారు. గోదావరి జిల్లాల బాట పట్టిన పందెంరాయుళ్లు ఇప్పుడు కృష్ణా,గుంటూరు జిల్లాల్లోనూ సై అంటున్నారు. పల్నాడును ఆనుకుని ఉన్న జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పందాలకు పెట్టింది పేరు. గ్రామాల్లో రెండు వర్గాలు పోటాపోటీగా బరులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో ప్రధానంగా నూజివీడు, పెనమలూరు, గన్నవరం, గుడివాడ, కైకలూరు, పామర్రు, తిరువూరు నియోజకవర్గాల్లో ఎక్కువగా జరుగనున్నాయి. గుంటూరు జిల్లాలో తెనాలి, రేపల్లె, బాపట్ల ప్రాంతాల్లో ఉన్న లంకల్లో ఐదారు బరులను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడికి పోలీసులు చేరుకోవటం కూడా కష్టమేనని తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పందెపురాయుళ్లు, బెట్టింగ్ నిర్వాహకులకు ఇక్కడకు చేరుకోవటానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధంచేసి వారికి అందజేసినట్లు తెలుస్తోంది. ఏటా నూజివీడు మామిడి తోటల్లో బరులు ఏర్పాటు చేస్తుంటారు. ఉయ్యూరు మండలం గండిగుంట, బోళ్లపాడులో గత ఏడాది జరిగాయి. ఈడుపుగల్లు, కాసరనేనిపాలెం తదితర గ్రామాల్లో జరుగనున్నాయి. పమిడిముక్కల, వీరంకిలాకు, మంటాడ, హనుమంతపాలెం గ్రామాల్లోనూ జరుగనున్నాయని తెలిసింది. ఇబ్రహీంపట్నం సమీంపలోనూ భారీగా ఏర్పాటు చేస్తున్నారు. పలు గ్రామాల్లో వినోద కార్యక్రమాలు, మందు, విందు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. గుంటూరు అర్బన్ జిల్లాలో నల్లపాడు, తాడేపల్లి పోలీసులు కొన్ని కోళ్లు, కత్తులు స్వాధీనం చేసుకోవటంవతోనే సరిపుచ్చాయి. కొన్ని స్టేషన్ల అధికారులు గతంలో ఎవరైతే ఆ ఆటలు నిర్వహించి కేసుల్లో ఇరుక్కున్నారో వారిని తీసుకొచ్చి బైండోవర్ చేసుకునే కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. కోర్టు ఆదేశాలు అమలు చేయకుంటే మొట్టికాయ తినాలనే భయం, ప్రజాప్రతినిధుల మాటను పట్టించుకోకుంటే ఒత్తిళ్లు ఎదుర్కోవాలని పోలీసులు లోలోన మదనపడుతున్నారు. లంకల్లో ఆడించటానికి అవసరమైన బరులు సిద్ధం చేసే బాధ్యతను అనుయాయులకు అప్పగించినట్లు తెలుస్తోంది.

# అద్దెబస్సుల యాజమానులతో చర్చలు సఫలం

## - నేటినుంచి యధావిధిగా బస్సులు -సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం

## -ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,జనవరి4

అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జ నార్ తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారంరోజుల్లో సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు. రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అ÷-దదె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అ÷-దదె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడుపమని స్పష్టం చేశారు. నేటి నుంచి యాథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని, సంక్రాంతికి కూడా ఉచిత బస్సు సర్వీసులు ఉంటాయని.. స్పెషల్ బస్సులు నడుపుతామని సజ్జనార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం కింద ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో, ప్లలె వెలుగు బస్సుల్లో డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ప్రయాణికుల సంఖ్య రెండింతలు అయ్యింది. ముఖ్యంగా ఎక్స్ ప్రెస్ బస్సులు, గ్రామాలకు వెళ్లే చివరి బస్సుల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉంటోంది. కొన్ని ప్రాంతాల్లో బస్సుల కిటీకీల్లోంచి సైతం మహిళా ప్రయాణికులు ఎక్కుతున్నారు. ఫుట్ బోర్డుల వద్ద సైతం వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో అద్దె బస్సుల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయంటూ వాపోయారు. కేఎంపీఎల్ కూడా రావడం లేదని, అందుకే సమ్మెకు వెళు తున్నట్లు ప్రకటించారు. బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు వెళ్లడంతో టైర్లు వేడెక్కి పేలే అవకాశం ఉంది. కమాన్ కట్టలపై అధిక లోడు పడి విరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్ఎంకు నోటీసులిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే, గురువారం సంస్థ ఎండీ సజ్జనార్ వారిని పిలిపించి సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తామన్న సజ్జనార్ హామీతో వారు సమ్మెకు వెళ్లాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 2,700 అద్దె బస్సులు నడుస్తున్నాయి. మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి 4,484 ప్రత్యేక బస్సులను నడిపేలా టీఎస్‌ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకూ హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్టాలైన్ర ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. 626 బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. భాగ్యనగరం నుంచి ఏపీకి రద్దీ దృష్ట్యా 1,450 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. అటు, రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం విజయవంతంగా అమలవుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ స్కీం కింద ఇప్పటివరకూ 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించినట్లు తెలుస్తుండగా, మంత్రులు అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్‌ఆర్టీసీకి పూర్తి సహకారాలు అందిస్తామని, సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి రోజూ 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని అధికారులు వివరించారు. సంస్థను బలోపేతానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై ఆలోచిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. లాజిస్టిక్స్, కమర్షియల్, తదితర టికెటేతర ఆదాయంపైనా దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఇసుక మేటలతో ఇబ్బందులు

## -ఫలితంగా నీరు నిల్వలకు దెబ్బ

కాకినాడ,జనవరి4

ప్రతి ఏడూ నదిలో డ్రెడ్జింగ్ పనులు జరక్కపోవడంతో ఇసుకమేటలు వేస్తున్నాయి. ఫలితంగా నీరు నిల్వలు ఉండట్లేదు. దీనికి తోడు ఎత్తిపోతల పథకాల నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో ఇవి అక్కరకు రాకుండా పోతున్నాయి. ప్రస్తుతం గోదావరిలో నీటి నిల్వలు అడుగంటడంతో రబీకి నీరు అందట్లేదు. అంగులూరు క్వారీకొండ వరకు వచ్చిన నది అక్కడి నుంచి రెండు పాయలుగా విడిపోయింది. ఎక్కువ భాగం పశ్చిమకు పోగా, మిగిలినది తూర్పు వైపున పారుతోంది. తొర్రిగడ్డ ఎత్తిపోతలు ఆ ప్రదేశంలోనే నిర్మించడంతో నదిలో నీటిమట్టం ఎప్పుడూ 14 మీటర్లకు తగ్గక నిరాటకంగా నీరు అందుతుందని అధికారులు తెలిపారు. ఉన్న పథకాలన్నింటిలో అక్కడే ఎక్కువ లోతు ఉందన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా రబీలో మెట్టకు నీటి విడుదలకు అవకాశమే లేదు. ఒక ఏడాది రబీలో తొర్రిగడ్డ ఎత్తిపోతల ద్వారా మొక్కజొన్న పంటకు నీరివ్వని విషయం తెలిసిందే. ఇప్పుడు మెట్టకు పుష్కర 1,2 పథకాల ద్వారా నీరిచ్చే ప్రసక్తే లేదని యంత్రాంగం పేర్కొంది. కొత్తగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే ప్రస్తుతం పోలవరం, పుష్కర పథకాల కాల్వల్లో చుక్క నీరు ఉండకూడదు. ఉన్న నీటినే ఎక్కడికక్కడే తోడివేయాల్సి ఉంటుంది. వర్షాలు ఎక్కువగా ఉండటం, గోదావరికి వరదలు ఉండటంతో ఎత్తిపోతల పథకాల కిందకు నీరు అందుతుంది. అనంతరం నీటి నిల్వలు లేకపోవడంతో ఎత్తిపోతల పథకాలు పనికిరాకుండా ఉంటున్నారు. జనవరి నుంచి మే వరకు 8 పంపుసెట్లను ఓవరాయిలింగ్ చేసి మరమ్మతులు పూర్తి చేసి జూలైకు మెట్టకు నీరు విడుదల చేసే పనిలో ఉన్నామని అధికారులు వివరించారు.

# రైతాంగాన్ని పట్టించుకోని మోడీ

## - కాంగ్రెస్ మాత్రమే దేశానికి రక్ష

నిజామాబాద్,జనవరి4 రైతుల పంట ఉత్పత్తులపై ఎంఎస్‌పీ ధరపై 20శాతం బోనస్ అధికంగా చెల్లించాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు రైతులకు పండగ అంటూ వరాలు ప్రకటించిన మోడీ ఇప్పుడు రైతాంగం గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఏటా మద్దతు ధరల కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగిన పట్టింపు లేదన్నరు. ప్రజలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. పేదలు పడుతున్న ఇబ్బందులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగడుతామని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో రోజు కూలీ, కార్మికులు, పేదలు, సామాన్యులపై ప్రభావం పడిందన్నారు. పదేళ్లు కావస్తున్నా కష్టాలు గట్టెక్కలేదన్నారు. ఏవర్గంకూడా ఆనందంగా లేదని, రాహుల్ నాయకత్వంలో రాష్ట్రంలో లాగేనే దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని షబ్బీర్ అలీ అన్నారు.

# స్కూల్ బస్ కిందపడి చిన్నారి మృతి

## - డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని గుర్తింపు

హైదాబాద్,జనవరి4 :నగరంలో దారుణం చోటు చేసుకుంది. తండ్రితో కలిసి అన్నను స్కూల్ బస్ ఎక్కించేందుకు వచ్చిన చిన్నారి చెల్లెలు బస్ కింద పడి మృత్యువాత పడింది. అన్నను బస్ ఎక్కించాక తండ్రి వద్దకు పరుగెత్తుకు వచ్చేందుకు చత్నించగా బస్ కిందపడి చనిపోయింది. ఈ ఘటన పలువురుని కంటతడిపెట్టించింది. బస్ టైర్ కింద పడి మృతి చెందిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అప్పటివరకు కండ్లముందే ముద్దు ముద్దు మాటలతో అల్లరి చేస్తూ ఆ కుటుంబంలో ఆనందాలు నింపిన చిన్నారి.. అంతలోనే విగతజీవిగా మారడంతో తల్లిందద్రుల రోదనలు మిన్నంటాయి.